సంతో సాయంకాలానికి కైలాసానికి చేరుకున్నాడు. అక్కడే ఉన్న తల్లిదండ్రులకు సాష్టాంగ నమస్కారం చేయడానికి ప్రయత్నించాడు. ఎక్కువగా ఆరగించ చడం వల్ల వంగడానికి శరీరం సహకరించక ఇబ్బంది పడుతున్న విఘ్నేశ్వరుడిని చూసి శివుని శిరసులోని చంద్రుడు వికటంగా నవ్వాడు. 'రాజదృష్టి సోకితే రాయి అయినా పగులును' అన్న సామెత నిజమై నట్టు గజాననుడి పొట్టపగిలి అంతకుముందు అతను తిన్న కుడుములు ఆ ప్రదేశం మొత్తం దొర్లి గణేశుడు మృతిచెందాడు. తన పుత్రుని మరణం చూసి తట్టుకో లేని పార్వతి 'పాపాత్ముడా! నీ దృష్టి వల్ల నా కుమా రుడు మరణించాడు. ఇకపై నిన్ను చూసిన వారు పాపాత్ములై నీలాపనిందలు పొందుదురుగాక' అని శపించింది.

## రుషిపత్నులకు నీలాపనిందలు

అదే రోజున సప్తమహర్షులు యజ్ఞం చేస్తున్నారు. వారి భార్యలు అగ్నికి ప్రదక్షిణం చేస్తున్నారు. రుషిపత్నులను చూసి మోహించిన అగ్నిదేవుడు శాప భయంతో క్షీణించసాగాడు. ఇది గ్రహించిన అగ్నిదే వుని భార్య స్వాహాదేవి అరుంధతి రూపం తప్ప, తక్కిన ఆరుగురు రుషిపత్నుల రూపాలను ధరించి పతికి సేవ చేయసాగింది. ఇది చూసిన రుషులు తమ భార్యలే అగ్నికి ఉపచారాలు చేస్తున్నారని అనుమా నించి వారిని విడిచిపెట్టారు. విషయం తెలుసుకున్న బ్రహ్మదేవుడు 'ఓ రుషి పుంగవులారా! ఆ రోజు అగ్ని దేవుడిని సేవించిన వాళ్లు మీ భార్యలు కారు' అని జరిగిందంతా చెప్పి వారిని సమాధానపరిచాడు. మీ పత్నులు చంద్రుడిని చూడటం వల్ల ఇలాంటి అపనిం దకు గురయ్యారని తెలిపాడు. దీనికి పరిహారం కోరుతూ బ్రహ్మాది దేవతలు కైలాసానికి వెళ్లి ఉమామ హేశ్వరులను వేడుకొన్నారు. మృతుడై పడి ఉన్న విఘ్నేశ్వరుణ్ని బతికించారు. చంద్రునికి ఇచ్చిన శాపాన్ని ఉపసంహరించుకోవాల్సిందిగా పార్వతిని కోరారు. 'భాద్రపద శుద్ధ చవితి మినహా మిగతా రోజుల్లో చంద్రుణ్ని చూస్తే ఏ సమస్యా ఉండద'ని పార్వతీదేవి శాపాన్ని సడలించింది. దేవతలంతా సంతోషించి తమ ఇండ్లకు చేరుకుని వినాయక చవితి రోజు చంద్రుడిని చూడకుండా జాగ్రత్తగా ఉండసా గారు.

## శమంతకమణి కథ

ద్వాపర యుగంలో ఒకనాడు ద్వారకాధీశుడైన శ్రీకృష్ణుని చూడటానికి దేవర్షి నారదుడు వస్తాడు. ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటారు. సాయంత్రం కావడంతో 'ఈ రోజు వినాయక చతుర్థి. చంద్రుణ్ని చూడరాదు. కనుక, తను బయల్దేరుతాన'ని జరిగిన వృత్తాంతం అంతా కృష్ణుడికి తెలిపి స్వర్గానికి వెళ్లిపో తాడు. విషయం తెలుసుకున్న కృష్ణుడు 'ఈ రోజు చంద్రుణ్ని చూడరాద'ని రాజ్యంలో చాటింపు వేయి స్తాడు. కాసేపయ్యాక కృష్ణుడు గోశాలకు వెళ్లి పాలు పితుకుతూ పాలలో చంద్రుని ప్రతిబింబం చూసి,



'ఆహా నాకు ఎలాంటి ఆపద రానుందో కదా' అని చింతించాడు.

కొన్నాళ్లకు యదువంశ రాజు సత్రాజిత్తు సూర్యుడిని ఉపాసించి శమంతకం అనే పేరు గల అద్భుత మణిని సంపాదిస్తాడు. ద్వారకా నగరంలోని శ్రీకృష్ణుణ్ని సందర్శిస్తాడు. అతణ్ని శ్రీకృష్ణుడు సాదరంగా ఆహ్వా నించి మర్యాద చేసి, 'ఈ మణిని మన రాజుకు ఇమ్మని' అడుగుతాడు. 'రోజుకు ఎనిమిది బారువుల బంగారమిచ్చే ఈ మణిని తాను ఎవ్వరికీ ఇవ్వనని' తిరస్కరిస్తాడు సత్రాజిత్తు. 'సరే నీ ఇష్టం' అని ఊరు కుంటాడు కృష్ణుడు. ఇలాకొన్ని రోజులు గడుస్తాయి. ఒకరోజు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు శమంతక మణిని మెడలో ధరించి అడవికి వేటకు వెళ్తాడు. అక్కడ ఒక సింహం ప్రసేనుడిపై దాడి చేసి మణిని నోట కరుచుకొని వెళ్లిపోతుంది. మణితో పోతున్న సింహాన్ని ఎలుగుబంటి (జాంబవంతుడు) సంహ రించి ఆ మణిని తీసుకొని గుహకు వెళ్లి కూతురైన జాంబవతికి ఆట వస్తువుగా ఇస్తుంది. మరునాడు సత్రాజిత్తు తమ్ముడి మరణవార్త విని కోపంతో 'ఆ రోజు శ్రీకృష్ణుడికి మణి ఇవ్వలేదని, నా తమ్ముడిని చంపి మణిని తస్కరించాడని' నగరమంతా చాటింపు వేయిస్తాడు. అది విన్న శ్రీకృష్ణుడు బాధపడి 'అయ్యో ఆ రోజు పాలలో చంద్రుడిని చూసినందుకే కదా ఇటువంటి నీలాపనిందలు' అని అనుకున్నాడు. ఆ అపవాదు తొలగించుకునేందుకు బంధుసమేతుడై అడవికి వెళ్లి అంతటా వెతుకుతాడు. ఒకచోట ప్రసే నుని మృతదేహం, ఆ పక్కగా సింహం కాలి జాడలు, కొంత దూరం వెళ్లాక ఎలుగుబంటి పాదముద్రలు కని పిస్తాయి. వాటివెంట కొంతదూరం వెళ్లగా ఓ గుహ కనిపిస్తుంది. తన పరివారాన్ని బయటే ఉంచి శ్రీకృష్ణుడు లోపలికి వెళ్తాడు. అక్కడ మణితో ఆడుకుం టున్న జాంబవతిని చూస్తాడు. కృష్ణుడిని చూసిన జాంబవతి కేకలు వేయడంతో జాంబవంతుడు అక్క డికి వస్తాడు. కృష్ణుడితో భీకర యుద్ధం చేస్తాడు. ఇద్దరి మధ్యా 28 రోజులు యుద్ధం కొనసాగుతుంది. క్రమంగా జాంబవంతుడు అలసటకు గురవుతాడు. 'నా బలాన్ని హరించే శక్తి ఉన్న మహాపురుషుడు శ్రీరా ముడు ఒక్కడే!' అని గుర్తించిన జాంబవంతుడు 'దేవ దేవా! భక్తజన పాలకా! నీవు శ్రీరామచంద్రుడివని నేను గుర్తించాను. త్రేతాయుగంలో నీవు నా మీద ప్రేమతో వరం కోరుకొమ్మని అడుగగా, నేను బుద్ధి మాంద్యంతో మీతో ద్వంద్వ యుద్ధం చేయాలని కోరు కున్నాను. ఇంతకాలానికి నా కోరిక తీరింది' అని కృష్ణుడిని కీర్తించాడు జాంబవంతుడు.

కృష్ణుడు జాంబవంతుడికి జరిగిన వృత్తాంతం అంతా చెప్పి మణిని ఇమ్మని కోరాడు. 'స్వామీ! ఈ మణితో పాటు నా పుత్రికను కూడా స్వీకరించి నన్ను ధన్యుణ్ని చేయమ'ని అభ్యర్థించాడు. దానికి శ్రీకృ ష్ణుడు అంగీకరించి మణితోపాటు జాంబవతిని కూడా తీసుకుని ద్వారకకు బయల్దేరుతాడు. తర్వాత సత్రాజి త్తుకు జరిగిన వృత్తాంతం అంతా తెలిపి శమంతకమ ణిని అతడికి ఇచ్చేస్తాడు. కృష్ణుడిని అనుమానించినం దుకు క్షమాపణ కోరిన సత్రాజిత్తు పరిహారంగా తన కూతురు సత్యభామను భార్యగా స్వీకరించమని కోరు